తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
16 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :

# జూబ్లీహిల్స్‌లో త్రిముఖ పోటీ




## కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మధ్య హెూరాహెూరీ

- ఉపఎన్నికలో నెగ్గేది ఎవరు..? తగ్గేది ఎవరు..?
- కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే మంత్రివర్గంలో చోటు దక్కేనా..!?

**ఖైరతాబాద్, అక్టోబర్ 15 (జనంసాక్షి) :**
హైదరాబాద్ మహానగరంలో జరగనున్న ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలకు త్రిముఖ పోటీ ఖాయం కానుంది. ఈ మేరకు ఆయా పార్టీల నేతలు ఎవరికి వారు తమ వ్యూహాలను పన్నుతున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఇప్పటికే పూర్తి దృష్టిసారించగా.. పలువురు నేతలు సైతం స్థానికులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఓవైపు అధికార యంత్రాంగం కూడా ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలకు ఉపక్రమించింది.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అకాల మరణం నియోజకవర్గవాసులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మృతితో ఉప ఎన్నిక ఖాయంగా మారింది. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా నగరంలో గెలవాలని కంకణం కట్టుకుంది. ప్రభుత్వం ఏర్పడినప్పటికీ నగరంలో ఒక్క సీటు గెలవలేని కాంగ్రెస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. మూడు ప్రధాన పార్టీలు ఆ స్థానాన్ని కైవసం చేసుకోవాలని పావులు కదుపుతుండగా.. సీటును ఆశిస్తున్న నాయకులు తమపని తాము చేసుకుంటూ పోతున్నారు. దీంతో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార ఛాయలు నెలకొన్నాయి. పలువురు ప్రధాన ఎన్నికల వలె ప్రచారంలో జోరందుకున్నారు. పరిస్థితి చూస్తే త్రిముఖ పోటీ కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా ఆ సీటు దక్కించుకోవాలని కసరత్తు చేస్తోంది. బీఆర్ఎస్‌లో అంతర్గత పోరు కొంతమేర ఇబ్బందికరంగా మారినప్పటికీ గోపీనాథ్ సానుభూతి కలిసొచ్చే అంశంగా ఆ పార్టీ అగ్రనేతలు భావిస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూతురు కవితను సస్పెండ్ చేయడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటూ సాధించకపోవడం వంటి పరిణామాలు ఆ పార్టీకి లోటుగా కనిపిస్తున్నాయి. ఇక బీజేపీ పార్టీ మోడీ మేనియాను నమ్ముకున్నట్టు అర్థమవుతోంది.

### ఎవరివైపు మొగ్గు..!

జూబ్లీహిల్స్‌లో ఇప్పటికే ఆయా పార్టీలకు చెందిన ఆశావహులు నేనంటే నేనంటూ ప్రచారం మొదలుపెట్టారు. కాంగ్రెస్ అధిష్టానం నవీన్ యాదవ్‌వైపు మొగ్గు చూస్తున్నట్లు సమాచారం. బిజెపి అభ్యర్థి ఎవరన్నది ఇంకా తేట తేలలేదు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాత్రం మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణిని అభ్యర్థిగా ప్రకటించి ముందడుగు వేసింది. వారి ఇద్దరు కూతుళ్లు కూడా నియోజకవర్గంలో ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఉప ఎన్నిక ప్రజల నాడీ ఎటువైపు ఉందో తేల్చనున్నట్టు ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. అందుకే ఈ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారబోతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు కూడా రెఫరెండంగా నిలవనుందని అంచనా వేస్తున్నారు. చూడాలి మరి, నియోజకవర్గ ప్రజలు ఎవరిని అసెంబ్లీకి పంపిస్తారో..?

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :**
అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. సోమవారం నుండి రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి టీచర్ల,హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలకుప పిలుపునిచ్చారు. ముందస్తులో భాగంగా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అంగన్వాడీ లోపలి పేజిలో



### నవీన ఆదర్శ పాఠశాలలో

# హిందీ దివస్ డే వేడుకలు

**కొడంగల్, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ పాఠశాలలో హిందీ దివస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేష్ రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14 న జరుపుకుంటారు. 1949లో ఇదే రోజున హిందీ భాషను భారత రాజ్యాంగం ద్వారా అధికారిక భాషగా గుర్తించారు. దీనిని గుర్తుగా ప్రతి ఏడూ హిందీ దినోత్సవం నిర్వహిస్తారు అని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# నడిగడ్డ తాండ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్



లోపలి పేజిలో

# చక్రిపురంలో దుర్గంధం, దుర్వాసన



లోపలి పేజిలో

### పేదోడి యాపిల్ సీతాఫలంకు

# భలే గిరాకీ





### సీతాఫలం ఆరోగ్యంతో పాటు అదనపు ఆదాయం

**బొంరాస్ పేట్,సెప్టెంబర్ 15(జనం సాక్షి):**
సెప్టెంబర్ వచ్చిందంటే దొరికే పండ్లు సీతాఫలం. ఈ పండును రామాపలము అని కూడా అంటారు. సహజసిద్ధంగా లభించే ఈ పండు వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు చలికాలంలో లభించడంతో శీతాకాలం పండుగా పరిగణిస్తారు. ఎన్నో పోషక విలువలు ఉన్న ఈ పండు తినడం వలన శరీరంలో చక్కెర స్థాయిని రిర్వహించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియ వ్యవస్థకు సహాయపడుతుంది. చర్మాన్ని ఆరోగ్యాంగా ఉంచుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, కాపార్, పొటాషియం మొదలగు పోషకాలు ఉన్నందున ఆరోగ్య ప్రదయినిగా నిలిచింది. కానీ జలుబు ఉన్న వారు ఈ పండుకు దూరంగా ఉండాలని పెద్దలు చెబుతారు. సీజన్ వారిగా సహజసిద్ధంగా దొరికే పండ్లను తినాలని, వైద్యులు, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇన్ని ప్రయోజనాలు ఉన్న పండు రైతులకు మరోలా ఆదనపు ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. బొంరాస్ పేట్ మండల పరిధిలో ఉన్న అడవులు,పొలాలల్లో వివిరిగా లభిస్తాయి. వర్షాలు లోపలి పేజిలో

# అమరుల ఆశయాలను కొనసాగిద్దాం: సిపిఐ



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బలి అయిన అమరుల ఆశయాలను కొనసా గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరుగుతున్న సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్, రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్-2 శాఖ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథి లుగా పాల్గొన్నారు.కుత్బుల్లాపూర్‌లో సిపిఐ జెండాను ముత్యాల యాది రెడ్డి ఎగరవేయగా, రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్–2లో ఆందోజు రవీంద్ర చారి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడు తూ, నిజాం నిరంకుశ పాలనలో మహిళలను బట్టలిప్పి బతుకమ్మలు ఆడించడం, దొరల అహంకారం వంటి అన్యాయాలనే రైతాంగ సా యుధ పోరాటం ఎదుర్కొందని తెలిపారు. ఈ పోరాటం మతాల మ ధ్య పంచాదిగా కాకుండా ఆత్మగౌరవం కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం జరిగినదని స్పష్టం చేశారు."రైతాంగ సాయుధ పోరాటం చరి త్రలో చెరగని పోరాటం. ఆ అమరుల త్యాగగాథలను యువతరం తెలుసుకోవాలి. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని వారు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17న రావి నారా యణరెడ్డి ఫేజ్–3 భూ పోరాట కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మం డల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, కుత్బుల్లాపూర్ శాఖ కార్యదర్శి పొన్నాల యాదగిరి, రావి నారాయణరెడ్డి కాలనీ శాఖ కార్యదర్శి చిత్ర శేఖర్, బిఓసి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి వేణుగోపాల చారి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షు రాలు కాటి అరుణ, పార్టీ నాయకులు వట్టి నవనీత, బాల్ రెడ్డి, దుపం నిరంజన్, లావణ్య, సుధాకర్, రేణుక శ్రీకాంత్, వినోద్, అరవింద్, ఈశ్వరయ్య, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యాసంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ మద్దతు



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీ రింగ్ విద్యాసంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులపై పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులపై చదువులకు ప్రభు త్వం 1200 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆయన కోరారు. స్కాలర్షి ప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్‌లు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యా ర్థుల భవిష్యత్తు సంక్షోభంలో పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం పునరావృతం చేయకూ డదని హెచ్చరించారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయాలని, లేకుంటే విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ ఉద్యమాలను ఉధృతం చేస్తుందని గుండె శివకుమార్ స్పష్టం చేశారు.అలాగే, వారం రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో అమర హరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎ ఫ్ఐ నాయకులు పాష, హరిష్, విలియమ్స్, హరి, సూర్య పాల్గొన్నారు.

# దేశ సంస్కృతి, సంప్రదాయాలను బావి తరాలకు అందిద్దాం

- సంస్కృతిక సంబురాలు విజయవంతం చేద్దాం



**వికారాబాద్ సెప్టెంబర్ 14, (జనంసాక్షి):** కళల ద్వారా మన భారతీయ సం స్కృతీ సంప్రదాయాలను రక్షించాలని సంస్కారభారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రం సిద్దార్థ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు గౌడుగు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సంస్కారభారతి జాతీయ స్థాయిలో పనిచేస్తుందని,అంతరించిపోతున్న కళలు కాపాడుకోవాలి, భవిష్యత్ తరాల కు సంస్కారభారతి వేదికగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని సూచించారు. రాబోయే నవరాత్రుల సందర్భంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.అనంతరంసంస్కారభారతి బతుకమ్మ సం బురాల గోడ పత్రికను ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సే వా మండలి అధ్యక్షులు టి. రాజు, సంస్కార భారతి కార్యదర్శి టి. ప్రభాకర్, ఉపాధ్యక్షులు భూపాల్, ఆనంద్, విశ్వనాథం రాఘవేందర్ గుప్తా, సంజీవ్, ప్రదీప్, మ్యాదం దత్తు, ఆర్. శ్రీనివాస్, బి.మంజుల, మమత పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

- రూ.1 కోటి తో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం



**ఉప్పల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్ప టికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం రజితపర మేశ్వర్ రెడ్డి ఉప్పల్ హిల్స్ కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 93లక్షల తో సీసీ రోడ్లు 7లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మా ణం పనులను ఏఈ రాజ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలిం చారు.ఉప్పల్ హిల్స్ 40 ఫీట్ రోడ్డు నుండి హనుమాన్ దేవాలయం వరకు 65 లక్షలతో తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగు తాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో ఏఈ రాజ్ కుమార్ . దుర్గం నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ స్వామి,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ గారు సల్ల ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్,ఎం సుధాకర్ రెడ్డి,టి ఈ మహేందర్ టి శ్రీనివాస్ రెడ్డి,ఏ రవి , జి కొమురయ్య , వెంకటేష్ గౌడ్ ఏ బిక్షపతి ,ఎండి హుస్సేన్ , పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాను బీ కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. విష యాన్ని తెలుసుకున్న గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దశరథ్, పాషా, మహమ్మద్, కాజా పాషా, శ్రీశైలం, సురేష్, యాదగిరి పాల్గొన్నారు.



# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిత్ర శీను

**కేశంపేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమ యంలో దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిత్ర శీను డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. దివ్యాంగులు , వృద్ధులు, వితంతువులు మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి తాహసిల్దార్ ఆజాం అలీకి పెన్షన్లు పెంచాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిత్ర శ్రీను మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు 3 వేల నుండి 6 వేలు, వృద్ధులు వితంతువులకు 2 వేల నుండి 4 వేల రూపాయలకు పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులం దరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెన్షన్లను వెంటనే పెంచకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుము కిరణ్ మాదిగ, పీహెచ్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సిలువేరు యాదమ్మ , జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రల మైసయ్య , మండల అధ్యక్షులు చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు గంజాయి దశరథ, చిత్ర రమేష్, కాకునూరు రమేష్ , సిల్వేరు మల్లయ్య, చింటు, యాదయ్య, జి. యాదయ్య పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదు

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుల ను అధికారులు పట్టించుకోవడంలేదని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ విమర్శించారు. సోమవారం ప్రజా సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా కురు స్తున్న భారీ వర్షాలకు గాజులరామారం పరిధిలోని అన్ని ప్రాంతాలలో రోడ్లు గుంతల మయంగా మారాయని ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవట్లేదని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో పలు దఫాలుగా కంప్లైంట్ చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాం టి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్ర మ నిర్మాణాలపై, మౌలిక సమస్యలపై చర్యలు తీసుకోకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ముందు కొబ్బరికాయలు కొట్టి తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్ర మాన్ని చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు.

### రోడ్డుపై తుంకిమెట్ల కూరగాయల సంత

# ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తే బాగుంటుంది

- సమస్యల వలయంలో కూరగాయల సంత
- తైబజారు వేలం ద్వారా ఆదాయం
- 30 గ్రామాల నుండి ప్రజలు రాక
- రోజురోజుకు పెరుగుతున్న సంత విస్తీర్ణం
- వర్షాకాలంలో ఇబ్బందులు తప్పని వైనం



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు సొంతంగా కూరగాయలను సాగు చేస్తూ సమీపంలో ఎక్కడా పెద్ద స్థాయిలో మార్కెట్ లేకపోవడంతో ప్రతి ఆదివారం తట్టాబుట్టలతో తుంకీమెట్ల గ్రామంలో కోస్గీ రోడ్డుకు ఇరువైపులా కూర్చుని అమ్మకాలు కొనసాగిస్తూ ఉంటారు.కూరగాయల సంతకు ప్రత్యేక స్థలం లేకపోవడం కూరగాయలు అమ్మే వారు చేపలను అమ్మేవారు రోడ్డుపై వర్షాకాలంలో అమ్మకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తాజా కూరగాయలు దొరుకుతాయని కూరగాయల సంతకు వచ్చిన దాదాపు 30 గ్రామాల ప్రజలకు సమస్యలతో సంత స్వాగతం పలుకుతోంది. సమస్యలు ఇవే.. రోడ్డుపై సంత నిర్వహించడంతో ప్రమాదాలు జరిగే అవకాశం,మరోవైపు హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి గుండా వెళ్లే భారీ వాహనాలు సంత సమీపం నుండి వెళ్లడం,వర్షాకాలంలో రోడ్డుపై కూర్చుని అమ్మేందుకు ఇబ్బందులు,కనీసం సంతలో త్రాగునీరు ఏర్పాటు చేయకపోవడం వీటన్నిటి పరిష్కారానికి అధికారులు చొరవ చూపి ప్రత్యేక స్థలంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని అమ్మకం దారులు కొనుగోలుదారులు వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గత రెండేళ్లుగా తైబజార్ వేలం ద్వారా ఆదాయం కూరగాయల సంత రోజురోజుకు విస్తరిస్తున్న తరుణంలో గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తైబజార్ వేలంపాట నిర్వహిస్తున్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1,70,000 ధర పలకగా,2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.2,70,000 వేలంపాట ద్వారా వ్యాపారులు దక్కించుకున్నారు. ప్రత్యేక స్థలం కేటాయిస్తే బాగుంటుంది.

గత పది సంవత్సరాల నుండి తుంకిమెట్ల సంతకు వ్యాపారం చేసుకునేందుకు వస్తుంటాను.కానీ ఇప్పటివరకు సంత రోడ్డుపైనే నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక స్థలం కేటాయిస్తే బాగుంటుంది.

**- మహమ్మద్ సాదిక్ తమలపాకుల విక్రయదారు**

ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది రోడ్డుపై కూరగాయల సంత ఏర్పాటు చేయడం వల్ల ప్రతి ఆదివారం ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుంది.

**- జి.రాజు బురాన్ పూర్**

రద్దీగా ఉండే సంతలో దొంగల చేతివాటం కూరగాయల సంత రోడ్డు మీద ఉండడంతో రోజురోజుకు రద్దీ పెరుగుతుండడం గమనించిన దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు.పోలీసులు నిఘా ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

**- ఇస్వప్ప తుంకిమెట్ల**

రైతు వేదిక సమీపంలో కూరగాయల సంత కోసం గతంలో 5 గుంటల భూమి కేటాయించారు.పై అధికారులకు ప్రతిపాదనలు పంపించాము. కూరగాయల షెడ్డుకు నిధులు వస్తే సమస్య పరిష్కారించేందుకు కృషి చేస్తాం.

**- రాజేష్ పంచాయతీ కార్యదర్శి తుంకిమెట్ల**

# పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ



**చేవెళ్ల, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ తెలిపారు. ఎమ్మార్పీస్ చేవెళ్ళ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేవెళ్ల మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పింఛన్ల పెంపు హామీ ఇచ్చి మర్చిపోయారు. ఇచ్చిన హామీనీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు, ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం చేస్తే, ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తామన్నారు. అక్టోబర్ 11న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే చేయూత పెన్షన్ దారుల మరియు వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జన కార్యక్రమం లక్షలాది మందితో మహా గర్జన కార్యక్రమం నిర్వహించేలోపు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ పెంచే కార్యక్రమం తీసుకోకపోతే రానున్న పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందని గుర్తు చేస్తూ ...లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పెన్షన్దారుల సత్తా ఏంటో చూపించాల్సిన అవసరం వస్తుందని డిమాండ్‌లతో పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వెంక టేష్, దామరగిద్ద అధ్యక్షుడు చందు, గుండాల అధ్యక్షుడు మల్లేష్, గణపురం అధ్యక్షుడు ఈదులపల్లి రాములు, ఎన్కేపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపు కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15(జనంసాక్షి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు యాచారం తాసిల్దార్ కార్యాలయం వద్ద విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ అధ్యర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .. వికలాంగులకు రూ 6000, వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర గీత, నేత, బీడీ కార్మిక పెన్షన్ దారులకు రూ 4000, కండరాల క్షీనత కలిగిన వారికి 15000, అలాగే పెన్షన్ కోసం దరఖాస్తు పెట్టుకున్న వారికి నూతన పెన్షన్ మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సాగర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ములి మహేష్ ఉపాధ్యక్షుడు మందలింగం, నాయకులు కందుకూరి కొండల్, పోశయ్య, కొండ శంకర్, చెక్క రమేష్, పాల్గొన్నారు.

## టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన తపస్ బృందం



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 15(జనంసాక్షి):** తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2010 ముందు నియామకం అయినా టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ ద్వారా మన దేశ ప్రధాన మంత్రి వర్యులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హన్మంత్ రావు , జిల్లా అధ్యక్షులు కోట్ల కాశి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ, జిల్లా అధ్యక్షులు ఘణపురం సురధీర్ , రాష్ట్ర భాద్యులు శ్రీహరి కృష్ణ, యుగంధర్ రెడ్డి, జిల్లా భాద్యులు మోర లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జింకల వెంకటేష్, రత్నా రెడ్డి, రావుల శివ కుమార్ మరియు సత్యనారాయణలు పాల్గొన్నారు.

## 2 ఏళ్ల తర్వాత అలుగు పారిన పోతాయిపల్లి చెరువు,హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లి చెరువు 42 సంవత్సరాల అనంతరం పూర్తిగా నిండిపోయి అలుగు పారింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానికులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.చెరువు నిండటంతో నీటి మట్టం పెరిగి అలుగు బయటకు ప్రవహించడం చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ తిగుళ్ల హరిబాబు గౌడ్ ,మాజీ ఉప సర్పంచ్ దేవరశెట్టి రాజు ,వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల బల్వంత్ రెడ్డి ,పార్టీల నాయకులు గూడూరు మోహన్ రెడ్డి ,చింతల నర్సింహా రెడ్డి ,తిగుళ్ల మురళి గౌడ్ ,తిగుళ్ల దర్శన్ గౌడ్ ,తిగుళ్ల ప్రవీణ్ గౌడ్ ,దేవరశెట్టి సురేందర్ ,కురాకుల రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్ కార్పొరేటర్లు, నాయకులు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** అర్హులైన లబ్ధిదారులకు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు, బి ఆర్ ఎస్ నాయకులు 49 లక్షల 34,500 విలువైన 140 సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ఆయా డివిజన్ల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు ఎమ్మెల్యే కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు కొలుకుల జగన్ , మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ ధనరాజ్ యాదవ్ లు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని మంజూరు చేపించడానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కే యం గౌరీష్ ,ఫాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ ల టిఆర్ఎస్ అధ్యక్షులు విజయరామిరెడ్డి,అధ్యక్షులు రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, ఏర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పాల్గొన్నారు.



## మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో దక్ష స్కూల్‌లో ఓబిసిటీపై అవగాహనా సదస్సు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** జాతీయ బాలల ఓబీసిటీ అవగాహన నెల లో భాగంగా, మెడిసిటి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పిల్లల వైద్య విభాగం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాన్ని అలియాబాద్ లోని దక్ష స్కూల్ లో సోమవారంరోజు నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని పలు భాగాలుగా ఆకర్షణీయంగా రూపొందించారు. విద్యార్థుల ప్రాథమిక అవగాహన, ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం మరియు ఓబీసిటీ గురించి తెలుసుకోవడానికి చిన్న ప్రశ్నాపత్రం అందజేశారు. ఆడియో-వీడియో ప్రసంగం: పిల్లల వైద్య విభాగం అధ్యాపకులు ఓబీసిటీ కారణాలు, దాని ప్రభావాలు మరియు నివారణ చర్యల గురించి వీడియో సహాయంతో సులభంగా అర్థమయ్యేలా వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీడియో ప్రెజెంటేషన్లు, నాటిక మరియు ఆటల రూపంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులలో ఓబీసిటీ నివారణపై స్పష్టమైన సందేశాలను చేరవేసింది. ఈ కార్యక్రమం లో డాక్టర్స్ పెడియాట్రిక్ హెచ్ ఓ డి సుదర్శన్ రాజ్, ప్రొఫెసర్ సుమతి, మహిత, ప్రీతీ, అరవింద్, కళాశాల సంబంధి డైరెక్టర్ శివ శంకర్, విద్యార్థులు,మార్కెటింగ్ సత్యనారాయణ, పాల్గొన్నారు.

## త్రాగు నీటి సమస్య పరిష్కరించాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**తాండూరు సెప్టెంబర్ 15(జనంసాక్షి):** త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పేర్కొన్నారు. సోమవారం యాలాల మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజావాణిలో కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లోని యాలాల మండలంలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ త్రాగునీరు రాక మండలంలోని ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగునీరు రాకపోతే వివిధ గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ,ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే మండలంలోని ప్రజలందరూ త్రాగునీరు కోసం ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎంపీడీవో , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నీళ్ల కోసం తక్షణమే చర్యలు తీసుకొని త్రాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండలంలోని మహిళలని ప్రజలందరినీ ఐక్యం చేసి ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మెట్లి కృష్ణ,మలిగేరి నర్సిములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వీరేందర్ గౌడ్ ను కలిసిన బిజెపి మండల నాయకులు



**కేశంపేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన తుళ్ళ వీరేందర్ గౌడ్ ను మండల బిజెపి నేతలు మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ , జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని వీరేందర్ గౌడ్ సూచించినట్టు వారు తెలిపారు.

# పెన్షన్లు పెంచేవరకు పోరాటం ఆగదు

- శంకర్ పల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా
- వికలాంగులకు,చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలి



**శంకర్ పల్లి సెప్టెంబర్ 15(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు బంద్లగూడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ,ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ లు మాదిగ మాట్లాడుతూ... వికలాంగులకు వృద్ధులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు,చేనేత కార్మికులకు, బీడీ,గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత 15000/- పెన్షన్ పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి 6000/-మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /-ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు. పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)ఆధ్వర్యంలో శంకర్ పల్లి మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్న నిర్వహించడం జరిగింది. తహసీల్దార్ సురేందర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము. పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తహసిల్దార్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్వాడ గ్రామ అధ్యక్షులు లింగం సాయి మాదిగ, లక్ష్మయ్య, జగదీష్, యాదగిరి, శివ కుమార్, సుజాత, లక్ష్మి, పద్మ, అబిబ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లు పెంచే వరకు ప్రభుత్వంపై యుద్ధమే

- పెన్షన్ దారులను మోసగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి రాష్ట్రాన్ని పాలించే హక్కు లేదు
- మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ



**తలకొండపల్లి సెప్టెంబర్ 15(జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తుడుం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ రూ,4 వేల నుండి రూ,6 వేలకు,వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ రూ,2016 నుండి 4 వేల వరకు,కండరాల క్షీణత రోగులకు,ఇతర తీవ్రమైన రోగులకు రూ15 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం తలకొండపల్లి మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని పెన్షన్ దారులతో కలిసి ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్లను పెంచారని,తెలంగాణ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు పెంచుతామని గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్, పెంచకుండా నమ్మకద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి పెన్షన్ దారుల శక్తి ఏంటో చూపించేందుకు ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధం కావాలని,పోరాటం ద్వారానే పాలకుల మెడలు వంచి పెన్షన్ సాధించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం తాహసిల్దార్ కే.రమేష్ కు ప్రభుత్వం వెంటనే పెన్షన్లను పెంచాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ మండల అధ్యక్షులు నారాయణ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రాంచందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ పూలె మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ మాదిగ,గ్రామ అధ్యక్షులు గోపాల్ మాదిగ,కిషోర్ మాదిగ, నరేష్ మాదిగ ,వృద్ధులు,వికలాంగులు,చేయుత పెన్షన్ దారులు, పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనలో పాస్టర్లు పురోహితులు ఖాజీలు భాగస్వాములవ్వాలి

వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్




**వికారాబాద్ సెప్టెంబర్ 14(జనంసాక్షి):** బాల్యవివాహాల నిర్మూలనలో పాస్టర్లు, పురోహితులు, ఖాజీలు భాగస్వామ్యం కావాలని సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ చర్చిలో పాస్టర్ బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 39 దేశాల్లో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా బాల్యవివాహాలు నమోదు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలను రూపుమాపేందుకు చర్చి పాస్టర్లతో పాటుగా పురోహితులు, ఖాజీలు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాల నిర్మూలన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్ సైలాస్, సంస్థ ప్రతినిధులు నర్సింహులు, గుమ్మడి రమేష్, రోజా తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో కొన్ని నెలలుగా ఫుడ్ సేఫ్టీ అధికారి కుర్చీ ఖాళీ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులకు ఎదురయ్యే సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నారు. గతంలో ఎఫ్ఎస్ఓ అధికారిగా ఉన్న ఉదయ్ కిరణ్ బదిలీపై మరోచోటికి వెళ్లగా ఇప్పటివరకు మరొక అధికారి అందుబాటులో లేరని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో నిత్యం ఏదో ఒకచోట ఆహారంలో కల్తీ జరిగిందని ఫిర్యాదులు వస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోశలో బొద్దింక, బిర్యానీలో బల్లి, కూల్ డ్రింక్ లో ఈగ, గోధుమ పిండిలో పురుగులు ఇలా ఎన్నో ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులు మాత్రం కనిపించడం లేదని ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 3000 గ్రామాలకు వెట్టి నుండి విముక్తి

- 10 లక్షలు పైగా భూమిని పంచింది కమ్యూనిస్టులు
- మతోన్మాదుల రా చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భం లో కలుస్తారు
- అందొాజు రవింద్రా చారి

**హయత్ నగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** హయత్ నగర్ ఆర్టీసిడిపో ఆవరణలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హయత్ నగర్ శాఖ కార్యదర్శి కొప్పుల సరిత ఆధ్వర్యం లో మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా సి.పి.ఐ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి లు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలకుల నుండి దేశ స్వాతంత్రం సాధించాక, నిజాం హైదరాబాద్ సంస్థానం ప్రత్యేక దేశంగా ఉన్నతరుణంలో గ్రామాల్లో ఉన్నటువంటి భూస్వాములు, జమీందారులు, జాకీర్దారులు, రజాకారుల వలన వెట్టికి గురవుతూ బానిసత్వం అంటరానితనం తో విలవిలవిలాడుతున్న జనానికి ఆంధ్ర మహాసభ ఒక దిక్సూచి నిచ్చిందని వారు అన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్దూం మోహిద్దీన్ సారధ్యంలో ప్రతి గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి దున్నే వాడికి భూమి కావాలి, బానిసత్వం నుంచి విముక్తి కావాలి, స్వేచ్ఛా స్వాతంత్రం కావాలనే ఉద్దేశంతో క్రూరమైనటువంటి అణిచివేత పాలన కొనసాగిస్తున్న నిజాం సర్కార్ పైన వీరోచితమైన పోరాటాన్ని కొనసాగిస్తున్న నేపథ్యం లో అప్పటి ప్రభుత్వ విప్ అయినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ మోసపూరిత చర్యల వల్ల ఎక్కడ కమ్యూనిస్టులు నిజాం సంస్థానాన్ని స్వాధీనం చేసుకుంటారనే దురుద్దేశంతో నిజాం కు గవర్నర్ పదవి ఇచ్చి లోపాయి కారి ఒప్పందం ద్వారా భారత దేశంలో విలీనం చేసినటువంటి రోజు అది అని వారు పేర్కొన్నారు. ఈ వీరోచిత పోరాటంలో వేలాది మంది ప్రాణ త్యాగం చేసిన చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానిది అని వారు తెలియజేశారు. ఆ పోరాట మూలాలతోనే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడానికి చుక్కాని లాంటిదని, ఇలాంటి మహత్తరమైనటువంటి పోరాటాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి తెలంగాణ విమోచన దినాన్ని విలీన దినంగా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలలో చిచ్చుపెట్టే విధంగా ఉన్నదని వారు తెలిపారు.



ఈ పోరాటాన్ని హిందూ ముస్లింల కొట్లాటగా చిత్రీకరించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, తెలంగాణ రాష్ట్రం లో మారుమూల గ్రామాలలో ఏ పల్లెకి పోయినా చరిత్ర సజీవ సాక్షాలు ఇప్పటికీ ఉన్నాయి అని తెలియజేశారు. బైరాన్ పల్లి, కడవెండి, పాత సూర్యాపేట, బాలెంల, గుండ్రాంపల్లి, సీతారాంపురం ఇలా చెప్పుకుంటూ పోతే అనేక గ్రామాలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి వారి పోరాట పటిమలు సజీవంగా నిలిచి ఉన్నాయి అని వారు అన్నారు. ఖబర్దార్ మతోన్మాదులరా చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారు. మన పక్కనే ఉన్న శ్రీలంక, నిన్న జరిగిన నేపాల్, అంత ముందుకు జరిగిన బంగ్లాదేశ్ చరిత్రలను ఒక్కసారి గుర్తు చేసుకోండి సజీవ సాక్షాలు అయినటువంటి చరిత్రను మార్చే శక్తి ఎవరికీ లేదు అవి సజీవంగా ఉంటాయన్నారు. ఇప్పటి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరపాలి దాంతోపాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్నీ పాఠ్యాంశంగా చేర్చాలి, భవిష్యత్ తరాలకు నిజాన్ని, పోరాట స్ఫూర్తిని, అన్యాయం, నిరంకుశం పైన ఎలా పోరాడాలో స్ఫూర్తిని నింపే విధంగా పాఠ్యాంశంలోనే చేర్చాలనివారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నే సుజాత, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆమనగంటి వెంకన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, శాఖ కార్యదర్శులు సౌజన్య, అరుణ, సౌజన్య, ప్రజా నాట్యమండలి సభ్యులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో పటేల్ జయశ్రీ గోల్డ్ మెడల్




**తాండూరు సెప్టెంబర్ 15(జనంసాక్షి):** పట్టణానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకురాలు పటేల్ జయశ్రీ రవిశంకర్ బంగారు పతకాన్ని సాధించారు. హైదరాబాద్‌లో అమెచూర్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3వ తెలంగాణ స్టేట్ ఓపెన్ పికిల్ బాల్ ఛాంపియన్షిప్ 2025 నిర్వహించారు. 35 సంవత్సరాలు పైబడిన వారికి అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో తాండూరుకు చెందిన జయశ్రీ పటేల్ రవిశంకర్ పాల్గొన్నారు. ఈ పోటీలో జయశ్రీ పటేల్ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. దీంతో ఆమెను కాశ్మీర్ లో జరిగే నేషనల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పటేల్ జయశ్రీ మాట్లాడుతూ స్టేట్ లెవెల్లో సత్తా చాటిన విధంగా జాతీయ స్థాయిలో కూడా గొల్డ్ మెడల్ తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల పటేల్ రవిశంకర్ సంతోషం వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన పలువురు పటేల్ జయశ్రీకి అభినందనలు తెలిపారు.

# హయత్ నగర్‌లోని కుమ్మరి కుంటలో గుర్రపు డెక్క ఆకు తీసివేత



**హయత్ నగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** బతుకమ్మ పండుగ సందర్భం గా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ లోని కుమ్మరి కుంట లో గుర్రప్ప డెక్కను సంబంధిత అధికారులతో కలిసి నీటి కలుపు తీయు యంత్రాంగం సహాయం తో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా హయత్ నగర్ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కుమ్మరి కుంట వద్ద విద్యుత్ దీపాలు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా శానిటేషన్ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి, ఎంటమాలజీ ఏ ఈ రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, బీజేపీ మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు పార్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ వివిధ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్లిస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వారి చీరల పంపిణీ టోకెన్ పంపిణీలో పాల్గొన్న హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి ( రాధ) నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ఉచితంగా 1000 మంది మహిళలకు చీరల పంపిణీ చేసేందుకు మొదట టోకెన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్ర వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా టోకెన్ల పంపిణి కార్డ్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి చాలాకాలంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టుచూ అందులో భాగంగా నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లోని మహిళల కోసం ముఖ్యంగా బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, స్రవంతి, రాధిక, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**మర్పల్లి సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** సోమవారం మర్పల్లి మండ లంలోని 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణమని మండల విద్యాధికారి అంజిలయ్య అన్నారు. మండల విద్యాధికారి అంజిలయ్య ఆధ్వర్యంలో మండ ల కేంద్రంలో మహిళ సమాఖ్య నూతన భవనంలో 17 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు, నలుగురు జిల్లాస్థాయి ఉపాధ్యాయులకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసిల్దార్ పురుషోత్తం పాల్గొని తమ ఉపాధ్యాయులు గాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇలాగే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్ కూడా పట్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు వికలాంగుల ధర్నా

- ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ అందించాలి



**మల్కాజిగిరి, సెప్టెంబర్15 (జనంసాక్షి):** వికలాంగులకు, పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని వీహెచ్ పి ఎస్,ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్,విహెచ్ పిఎస్ అధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ నాయకులు లక్ష్మణ్ మాదిగ,రామచందర్ మాదిగ, మనో హర్ ,వినయ్ హాజరై తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తహసీల్దారు ను కోరారు. పెన్షన్ పెంచి అందించాలని నినాదాలు చేశారు. ముందు పెన్షన్ దారులకు 2 వేలు ఉన్నవారికి 4వేలు పెన్షన్ అందిస్తామని వికలాంగులకు 4 వేలనుండి 6వేల రూపాయల పెన్షన్ అందిస్తా మని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోతున్నా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్య మాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# బాచుపల్లి ఆకృతి కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలి

**నిజాంపేట్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి మండల పరిధిలోని సర్వేనెంబర్ 454 నందు ప్రభుత్వ భూములు 400 గజాలు ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమి బోర్డు తీసివేసి సిమెంట్ రోడ్డు వేసుకోవడంపై తక్షణమే ఆకృతి కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించి ప్రభుత్వ భూమిని అని బోర్డు పెట్టాలని అడిషనల్ కలెక్టర్ కి తెలిపారు.

# ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నిజాంపేట్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 125 డివిజన్ దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ బి.ఆర్.ఎస్ పార్టీ జగన్ నాథ్, పి శ్రీనివాస్, ఏ .సత్యనారాయణ , ఎస్ ప్రసాద్, నాగరాజు, విజయ్. జి, డి. ఆనంద్ నాయకులు సోమవారం కుత్బుల్లాపూర్ ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్బంగా కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవిధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభు త్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు.

## వెంటనే పెన్షన్ పెంచాలి - అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం వికలాంగుల ముట్టడి




**అల్వాల్, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కు పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ మండల వికలాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం చేపట్టారు. సమితి అధ్యక్షుడు సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చినా ఇప్పటివరకు పెంచలేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ మాదిగ, డప్పు రాజు, రామచంద్ర మాదిగ, బచ్చుల కూర స్వామి, నర్సింగరావు, రమేష్, మధు, వెంకటేష్, కురుమయ్య, నాగమ్మ, దేవమ్మ, పోచమ్మ, బాలమ్మ, షేక్ షబానా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హౌస్ కమిటీల ఏర్పాటు

• ఎంఈవో హరిలాల్



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల పరిధిలోని వివిధ పాఠశాలలో సోమవారం విద్యార్థుల హౌస్ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని ఎంఈఓ హరిలాల్ తెలిపారు. ఈ కమిటీల ద్వారా పాఠశాల నిర్వహణ సహ పాఠ్యాంశాలు సజావుగా జరగడమే కాకుండా, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు,స్వీయ క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన, ఉపాధ్యాయుల పట్ల గౌరవం,తోటి విద్యార్థుల పట్ల సహకార భావం ఏర్పడుతుందన్నారు. అబ్దుల్ కలాం,శకుంతలా దేవి,సివి రామన్, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి ప్రముఖుల పేర్లతో కమిటీలు వేయడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ భూమిలో చేపట్టిన నిర్మాణాల కూల్చివేత

**బోడుప్పల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమిని కబ్జాచేసి చేపట్టిన నిర్మాణాలను సోమవారం మేడిపల్లి మండల రెవిన్యూ అధికారులు నేలమట్టం చేశారు. మండల తహసీల్దారు హసీనా ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్ స్పెక్టర్ చంద్రకళ నేతృత్వంలో బోడుప్పల్ కూరగాయల మార్కెట్, చెత్త డంపింగ్ యార్డ్ వెనుక ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాచేసి చేపట్టిన నిర్మాణాన్ని సిబ్బందిచేత కూల్చి వేయించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ ఐ హెచ్చరించారు. కూల్చివేతల్లో రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అయితే భూకబ్జాలను నిరోధించడంలో రెవిన్యూ అధికారులు ద్వంద నీతిని పాటిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. కూల్చివేతల్లో పారదర్శకతను పాటించాల్సిన రెవిన్యూ అధికారులు పలుకుబడి కల్గిన నేతలకు తొత్తులుగా వ్యవహరిస్తూ పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



## సిద్ధి వినాయక కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన

• కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ సిద్ధి వినాయక కాలనీలో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీ వాసులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండా లని వారు అన్నారు. వీలైనంత త్వరగా సిసి రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈ హేము నాయక్, కాల నీ సంక్షేమ సంఘం సభ్యులు నాగేశ్వరరావు, రాజశేఖర్, రాంబాబు, నాతి వీరేష్ గౌడ్, , అమిత్, యాదిరెడ్డి, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్న ప్రీమియా అకాడమీ



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ప్రీమియా అకాడమీ జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఉత్సాహ భరితంగా నిర్వహించి, విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనతో మైలురాయిగా నిలిచింది. చిన్నారుల కోసం మినీ-మరాథాన్, బ్యాలెన్స్ కార్యకలాపాలు, అలాగే కుంగ్ ఫూ, టేక్వాండో వంటి మాషల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లు నిర్వహించబడ్డాయి. ఇంటర్-హౌస్ ఫుట్‌బాల్ మరియు బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లు పోటీ స్ఫూర్తిని పెంపొందించాయి. క్రీడా పోటీలకే పరిమితం కాకుండా, ఈ వేడుకలు క్రీడలు కలిగించే క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత అనే విలువలను గు ర్తుచేశాయి. విద్యార్థులు సహచరులను ఉత్సాహపరిచారు, ఉపాధ్యాయులు ప్రతి కృషిని ప్రోత్సహిం చారు, ఆవరణ అంతా ఉత్సాహంతో, గర్వంతో మార్మోగింది. మేజర్ ధ్యాన్ చంద్ వారసత్వానికి గౌరవం నివాళిగా, ప్రీమియా అకాడమీ క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనమని మరోసారి రుజువు చేసింది. ఈ సందర్భంగా ప్రీమియా అకాడమీ వ్యవ స్థాపకురాలు, ఎండీ సిందూరి రెడ్డి మాట్లాడుతూ ప్రీమియా అకాడమీ విద్యలోనే కాకుండా క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలపై కూడా సమాన దృష్టి సారిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ శ్రీమతి తృప్తి రావు మాట్లాడుతూ క్రీడలు విద్యలో అంతర్భాగం అని, సహనశక్తి, ఆరోగ్యకరమైన పోటీభా వనను పెంచుతాయన్నారు.

## బీటీ రోడ్డుకు మరమ్మతులు

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**కేశంపేట్ , సెప్టెంబర్ 15(జనంసాక్షి):** మండల పరిధిలోని సంతాపూర్ గ్రామం నుండి కొనాయిపల్లి మీదుగా మురళి నగర్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. పనుల నిమిత్తం హైద రాబాద్ నగరానికి వెళ్లే ఆయా గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు ప్రమాదాల బారిన పడుతున్నారు. విషయాన్ని గుర్తించిన సంతాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బీజారం అంజయ్య రోడ్డు మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టాడు. తన సొంత ఖర్చులతో గుంతలలో మట్టిని పోయించి తాత్కాలిక ంగా మరమ్మతులు చేయించాడు. బీటీ రోడ్డు మరమ్మతులు చేయించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజు , నాయకులు నరసింహారెడ్డి, సోప్పరి జంగయ్య, గ్యార సురేష్, సోప్పరి నర్సింహా, మద్దు శివకుమార్, పాల్గొన్నారు.

## రాత్రి కురిసిన వర్షంతో పల్లవి పాఠశాల, గురుకుల మహిళ కళశాల ప్రాంగణం నీటి మయం



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లన్ని జలమయం అయ్యాయి. తూంకుంట మున్సిపల్ పరిధి దొంగల మైసమ్మ వద్ద రాజీవ్ రహదారి పక్కన ఉన్న పల్లవి స్కూల్ వద్ద బారీగా వర్షపు నీరు ప్రవహిస్తుంది. పల్లవి స్కూల్ పాఠశాల ఆవరణలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జేసీబీ సహాయంతో వర్షపు నీటిని బయటికి పంపే ప్రయత్నం చేస్తున్నారు. వర్షపు నీటి కారణంగా కొద్దిగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. భారీ వర్షాలకు ఎగువ నుండి వస్తున్న వరదతో శామీర్ పేట్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రధాన ద్వారం నీటితో నిండి జలమయం అయింది. కళాశాల లోపలికి, బయటికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## స్వాస్తు నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం



**అల్వాల్, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** స్త్రీల ఆరోగ్య రక్షణే కుటుం బం -సమాజ అభివృద్ధికి పునాది అన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వాస్తు నారీ- సశక్త్ పరివార్ అభియాన్' కు శ్రీకారం చుట్టింది. జిల్లా వైద్యాధికారి డా. ఉమా గౌరీ ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా మహిళలకు బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స, మందులు అందించనున్నారు. అలాగే యువతులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను వైద్య, ఆరోగ్యశాఖ సిద్ధం చేసింది. కార్యక్రమం విజయవంతం కోసం ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు జిల్లా అధికారులు కూడా పాల్గొంటారని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి, డా. శ్రీకాంత్, డా. సుప్రియ, డా. శైలజ హాజరయ్యారు.

## ఆదర్శనగర్‌లో వర్షం బీభత్సం కార్పొరేటర్ విజయ శాంతి పర్యటన

**అల్వాల్, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో ఆదర్శనగర్ కాలనీలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మురికివాడల్లో నీరు నిల్వ ఉండడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని తెలుసుకున్న కార్పొరేటర్ విజయశాంతి సోమవారం అధికారులు, స్థానికులతో కలిసి పలు ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, వాటర్ స్టాగ్నేషన్ సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పర్యటనలో డి.ఈ. ప్రశాంతి, ఏ.ఈ. వరుణ్ దేవ్ శేఖర్, స్థానికులు హరినాథరావు, సతీష్, నరేందర్ రెడ్డి, నాయకులు లింగారెడ్డి, యాదగిరి గౌడ్, అరుణ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియాలో ఇంజనీర్స్ డే

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ప్రకృతి సంపదను విధ్వంసం చేయకుండా ఇంజనీరింగ్ పనులు నిర్వహించినపుడు ప్రజలకు కూడా ప్రకృతి పర్యావరణాన్ని పంచినవారవుతారని డా.కొలిగొట్ల వెంకట మురళి అన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి ఉత్సవాలు గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ లో సోమవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా హాజరైన మురళి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పనుల్లో భాగంగా భారీ పరిశ్రమలు, భారీ ప్రాజక్టులతో వేలాది ఎకరాల ప్రక్రుతి సంపద ధ్వంసం కావడం భావితరాలకు నష్టం కాకుండా చూడాలని అన్నారు. వెంకటరమణ నో ఫుడ్ వేస్టేజ్ సంస్థకు డైరెక్టర్ గా పనిచేస్తూ వృధాగ మిగిలిన ఆహారాన్ని హెూటల్స్ రెస్టారెంట్స్, ఫంక్షన్స్ హాల్స్ నుండి సేకరిస్తూ రోజుకు పదిహేను వందల మంది అన్నార్తులకు పంచుతున్నారని అన్నారు. కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర రావు సర్క్యూలర్ ఎకానమీ సెల్ ను అతిథుల సమక్షంలో ప్రారంభించి మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య అతి పేదకుటుంబం నుండి వచ్చారని, ప్రపంచమే ఆశ్చర్యపడే సాగునీటి ప్రాజెక్టులు వందేళ్ల కిందటే కట్టడాన్ని చూసి, వారి ఇంజనీరింగ్ ప్రతిభకు మెచ్చి బ్రిటిష్ ప్రభుత్వం




అతన్ని గౌరవిస్తూ 'సర్' అనే గొప్ప బిరుదును ప్రసాదిస్తే, భారత ప్రభుత్వం అత్యున్నతమైన పౌర సత్కారం 'భారతరత్న' బిరుదును ఇవ్వడం ప్రతి ఇంజనీర్ గర్వపడా లన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ప్రాజెక్టు ఇంజనీర్ డి.శ్రీధర్ బాబు, పవర్ అండ్ ఎనర్జీ హెడ్ ఉబ్బ విద్యాసాగర్, ప్రొ.వెంకటరెడ్డి కాలేజ్ చీఫ్ ఎస్.లక్ష్మి కాంత రావు, డీప్యూటీ చీఫ్ డాపి.రాజా రావుతో పాటు కాలేజ్ ఫ్యాకల్టీలు డా.ఆర్.వెంకటరెడ్డి, డాక్టర్ చంద్రకళ, డా.యు.ఎస్. జ్యోతి, డా.విద్యా సాగర్ ప్రిన్సిపాల్ డా.అశోక్, డా.ఎం.వి.వి.ఎస్ సాగర్, సాయి కోశోర్, డా.భరత్, అనితా అగర్వాల్, డా.రాజేశ్వరి, జ్యోతి పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత



**యాచారం, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ఆపదలో నున్న స్నేహితునికి సాయం అందించడంలో స్నేహబంధం వెల్లి విరిసింది. మండల పరిధిలోని మేడిపల్లి జడ్పీ హైస్కూల్లో 1999 -2000 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆపదలో నున్న తమ స్నేహితునికి సాయం అందించి అండగా నిలిచారు. గత నెల 17న తమ స్నేహితుడు సురివి యాదయ్య గడ్డ మల్లయ్య గూడ గ్రామానికి చెందిన తన మిత్రుని ఇంటికి బోనాల పండుగకు వెళ్లి తిరిగి నగరానికి వెళుతుండగా గునుగల్ ఆగపల్లి మధ్యలో కారు కదలడంతో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. నగరంలోని ఓ ఆసుపత్రిలో యాదయ్య చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న యాదయ్య స్నేహితులంతా ఎలాగైనా సాయం అందించాలని సంకల్పించారు. స్నేహమంటే బాగున్నప్పుడే కలిసి మెలిసి ఉండడము కాదు, ఆపదలో తమ మిత్ర బృధములో ఎవరికైనా ఆపదలో ఉన్నప్పుడు కూడా మేము ఉన్నామని స్నేహితులంతా చేయూతనందించారు. సోమవారం స్నేహితులంతా ఆసుపత్రిలోని యాదయ్యను పరామర్శించి ఓదార్చారు. వారంతా ఒకరికొకరు దాతృత్వంతో సమీకరించిన రూ. 1,75,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబీకులకు అందజేశారు. త్వరలో తమ స్నేహితుడు కోలుకోవాలని వారంతా కోరారు. కార్యక్రమం లో పాల్గొన్న కొంత మంది మిత్రులు వరికుప్పల సుధాకర్ , కలకొండ అంజయ్య , వేణుగోపాల్ రెడ్డి , నరేందర్ రెడ్డి , బోజయ్య , కొండల్ రెడ్డి , ముత్యాలు , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ విజయపురి కాలనీలో పర్యటించిన కమీషనర్ శైలజ

**బోడుప్పల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఏ. శైలజ సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విజయపురి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రెండో నంబర్ వీధిలో విపరీతంగా మురుగునీరు ప్రవహిస్తుండటంవల్ల తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నామని కమీషనర్ ముందు తమ గోడును వినిపించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మురుగు నీరు వస్తుండటం వల్ల కాలనీవాసులు- రోగాల బారిన పడుతున్నారని వెంటనే తమ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని విజయపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింగరావు యాదవ్, ప్రధాన కార్యదర్శి పంపరి ప్రవీణ్ కుమార్లు కమీషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు శైలేందర్, వెంకటచారి, హరిధర్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ అయిన మున్సిపల్ ఉద్యోగులను సన్మానించిన కమీషనర్ శైలజ



**బోడుప్పల్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు బదిలీ కావడంతో కమీషనర్ ఎ.శైలజ సోమవారం వారికి శాలవలు మెమోంటోలతో సత్కరించి వీడ్కోలు పలికారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమీషనర్ శైలజ మాట్లాడుతూ.. బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు విశేష సేవలందించి బదిలీ అయిన ఎ.రవి కుమార్,ఎం.వనిత,ఎం.కమలాకర్లను ప్రశంసించారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామ్ సుందర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, అసిస్టెంట్ ఇంజనీరు రాజర్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు. అకౌంట్స్ అధికారి లక్ష్మి.సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి కావ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంగీతలతో పాటు వార్డ్ ఆఫీసర్స్, స్టాఫ్ పాల్గొని బదిలీ అయిన ఉద్యోగులను అభినందించి వీడ్కోలు పలికారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలి

### శ్యామ్ రావు

**కాప్రా సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాం రావు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ యుజి, పిజి కాలేజీల అసోసియేషన్ చేపట్టిన బంద్‌కు సంఘీభావంగా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో ర్యాలీ, ఆందోళన నిర్వహించిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారానికి గళమెత్తారు. విద్యార్థుల హక్కులు సాధించే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం ఆగదు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయకపోతే విద్యార్థి ఉద్యమం మరింత చేస్తామని హెచ్చరించారు. ఈ ర్యాలీ, ఆందోళన కార్యక్రమంలో ఆకాశ్, రఘు, సిద్ధార్థ, నితేశ్, చందు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ అనేది పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిది

- మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఒక వరం లాంటిదని మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం తెలంగాణ శాసన సభాపతి స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం ఈ మోమిన్ పెట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ అధ్యక్షతన , మార్కెట్ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో 20 మంది లబ్ధి దారులకు 10 లక్షల 37 వేయిల విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్య క్రమం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోసిగి సురేందర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుభాష్ గౌడ్ డి సిసి కార్యదర్శి వెంకటయ్య మహేందర్ శ్రీనివాస్ రఘువీర్ రెడ్డి సమ్మయ్యలో మండల కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షం వల్ల మునిగిన కాలనీలు

- కార్పొరేటర్ సబితా పరిశీలన



**అల్వాల్, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ లో గత రాత్రి కురిసిన వర్షంతో నీటమునిగిన శ్రీనివాస్‌నగర్, జోషీనగర్, వెస్ట్ వెంకటాపురం రోడ్ నం.18 ప్రాంతాలను కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ అధికారులు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఇళ్లలోకి నీరు చేరిన సమస్యలను నివాసితులు వివరించగా, కాలువలకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, రోడ్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంచే వరకు పోరాటం ఆగదు

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ
- తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

**బొంరాస్ పేట,సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ రూ.6,000,ఇతర చేయూత పెన్షన్ రూ.4,000 కు పెంచాలని కోరుతూ వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగులు,ఆసరా పెన్షన్ దారులు సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి తహసిల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 11న హైదరాబాద్ నగరంలో జరగబోయే చేయూత పింఛన్ దారుల, వికలాంగుల పింఛన్ దారుల మహా గర్జన కార్యక్రమానికి లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.పెన్షన్లు పెంచని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చూపెట్టాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ సభ్యులు,మహాజన అసోసియేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ,విహెచ్పిఎస్ నాయకురాలు గౌరమ్మ,నర్సింలు, పాల్గొన్నారు.



# పేదోడి యాపిల్ సీతాఫలంకు భలే గిరాకీ

పడుతున్న కూడా వాటిని రైతులు కోసుకోచ్చి అమ్ముతూ ఆదాయం పొందుతున్నారు. హైదరాబాద్ బీజాపూర్ 163వ హైవే రోడ్డుపై బుట్టలల్లో పెట్టుకుని వచ్చి పోయే వాహన దారులకు బుట్ట,లేదా కూరగాయల బాక్స్ లల్లో పెట్టి వాటిని రూ. 100 నుండి 300 వరకు విక్రయిస్తున్నారు. రైతులు ఉదయం లేవగానే అడవికి,పొలాలకు వెళ్లి శ్రమతో వాటిని తెస్తున్నారు. ఇదే అదునుగా కొందరు హైదరాబాద్ వ్యాపారులు కొందరు డిసిఎంలలో వచ్చి వారిదగ్గర అన్నింటిని ఒకే సారి కొనుగోలు చేసి హైదరాబాద్ తరలిస్తున్నారు. ఇలా వారికి సీతాఫలం అదనపు ఆదాయం తెచ్చిపెదుతుంది. ఈ పండు డిసెంబర్ వరకు లభిస్తుంది.





ఉదయమే వెళ్లి సీతాఫలం కాయలను తెచ్చి రోడ్డు పక్కన కూర్చుని ఒక బుట్ట ను 100 రూపాయల నుండి 300 రూపాయల వరకు అమ్ముతాను. రోజు 500 నుండి 1000 రూపాయలు వస్తున్నాయి. ప్రతీ సంవత్సరం అమ్ముతాం. మాకు ఎంతో కొంత అదనపు ఆదాయం వీటి ద్వారా లభిస్తోంది.

**-రైతు వెంకటయ్య, నాగిరెడ్డిపల్లి.**



మేము బార్యభర్తలం ఉదయం లేవగానే వెళ్లి వాటిని కోసుకుని, మోసుకొచ్చి అమ్ముతాం. ఎంతో కొంత ఆదాయం వస్తుంది. వర్షాల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇప్పుడు వేరే పని లేదు అందుకే ఈ పండ్లను అమ్ముతూ రోజుకు 1000 నుండి 1500 వరకు ఆదాయం వస్తుంది.

**-రైతు ఎల్లప్ప సీతాఫలం విక్రయదారుడు.**

## మియాపూర్ బస్ డిపోలో యాత్ర దానం పోస్టర్‌ను ఆవిష్కరించిన పిఎసి చైర్మన్ అరికపూడి

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సామాజిక కోణంలో ప్రవేశపెట్టిన 'యాత్ర దానం' పోస్టర్ ను మియాపూర్ – 1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, అసిస్టెంట్ మేనేజర్ అశ్వినీ దేవితో కలిసి రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ మాట్లాడుతూ వ్యక్తుల పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర ప్రత్యేక సందర్భాలలో అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు, విహారయాత్ర స్థలాలకు తీసుకెళ్లేందుకు ఆర్టీసీ వారి సహకారంతో కొంత మొత్తం చెల్లించి ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకోవచ్చని, ఇది ఒక్క గొప్ప సామాజిక కార్యక్రమంగా ప్రజల మన్ననలను అందుకుంటుందని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. ఈ సామాజిక సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి వారి పుట్టినరోజు, వివాహ దినోత్సవం, వారి జీవితంలో మంచి సంఘటన చోటు చేసుకున్న సందర్భాలను పురస్కరించుకొని స్వయంగా విహారయాత్రలకు వెళ్లలేని వారు, ఆర్థిక, ఇతర సమస్యల వల్ల దైవదర్శనాలకు నోచుకోని వారికి ఆర్టీసీ బస్సులు కేటాయింపజేసి ఆయా వ్యక్తుల వ్యక్తిగత జీవితంలో ఒక గొప్ప రోజుగా దానిని మలుచుకోవడానికి ఆర్టీసీ బస్సు వినియోగం దోహదపడుతు ందన్నారు. విహారయాత్రలకు, ప్రముఖ దేవాలయాల నిమిత్తం



ప్రత్యేక టూర్ ప్యాకేజీలను ఆర్టీసీ సంస్థ అందుబాటులో ఉంచిందని వీలైనంతవరకు ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగిస్తే బాగుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధికి సంబంధించి మియాపూర్ – 1, మియాపూర్ – 2 బస్ డిపో మేనేజర్లను, 9959226153, 7659029882 హెల్ప్ లైన్ నెంబర్లను లేదా 040- 6944 0000, 040- 23450033 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి వివరాలను అందించి సొమ్మును జమ చేస్తే ఆర్టీసీ యాజమాన్యం వారికి మెరుగైన బస్సులను అందుబాటులోకి తీసుకువస్తుందని అరికపూడి, డిపో మేనేజర్ పునరుద్ఘాటించారు.

## అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరు

టీచర్‌ను ఉదయం ఏడు గంటలకు జగద్గిరిగుట్ట పోలీసులు అక్రమంగా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఆ టీచర్ తో నేను ఎక్కడికి వెళ్ళను ఆందోళనలో పాల్గొనని లేఖ రాపించుకొని పూచికత్తుపై వదిలివేయడం జరిగిందని తెలుసుకున్న సిఐటియు నాయకులు కీలుకానీ లక్ష్మణ్ పోలీసులపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో తమ సమస్యలను చెప్పే అవకాశాన్ని కూడా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. జగద్గిరిగుట్ట పోలీసులు తీసుకెళ్లిన టీచర్ ఇంటికి పోలీసు వ్యాను రాగానే భయభ్రాంతులకు గురై తనను ఎందుకు పోలీస్ స్టేషన్ కు రమ్మంటున్నారని ఆమె ఆందోళన చెందిందన్నారు. మాకు ఈరోజు శిక్షణ తరగతులు( ట్రైనింగ్ ప్రోగ్రామ్)ఉందని తొందరగా వెళ్ళాలని చెప్పినా వినకుండా బలవంతంగా ఎందుకు తీసుకెళ్తున్నారో తెలియక మానో వేదనకు గురై తీవ్ర ఇబ్బంది పడిందని తెలిపారు. కనీసం పోలీసులు స్టేషన్ కు తీసుకెళ్లే ముందు ఆ టీచర్ ని ఎందుకు తీసుకెళ్తున్నారు... ఆమె ఆందోళనలో పాల్గొంటుందా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకోకుండా ఎస్సై స్టేషన్ కు తీసుకురమ్మన్నారని బలవంతంగా తీసుకెళ్లటం ఎంత వరకు న్యాయమో ఆలోచించాలన్నారు. ఆమె మనోవేదనతో ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారో కూడా చెప్పాలని అన్నారు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కార్మికులు,రైతులు, మహిళలు తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తా ఉంటే ప్రభుత్వాలు మాత్రం సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ అరెస్టులతో భయంభ్రాంతులకు గురిచేసి ఉద్యమాలను ఆపాలని చూస్తుందని ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. ఇలా చేసిన ఏ ప్రభుత్వం ఇప్పటిదాకా మనుగడ సాగించలేదని గుర్తుంచుకోవాలని అయన ఘాటుగా విమర్శించారు.

## చక్రిపురంలో దుర్గంధం, దుర్వాసన

**కాప్రా, సెప్టెంబర్ 15 (జనం సాక్షి ) :** చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీలోని ఖాళీ ప్రదేశంలో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన దుర్గంధం వెదజల్లుతుంది. గత కొన్ని రోజులుగా మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగించక పోవడంతో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీనికి తోడు వర్షం నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు రాజ్యమేలుతున్నాయి. చుట్టుపక్కల నివాసాలలో ఉండలేక పోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం అవార్డులు తీసుకుంటూ ఎక్కడ చెత్త అక్కడే వదిలేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పేద ప్రజలకు వరంగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**కొడంగల్ ,సెప్టెంబర్ 15(జనం సాక్షి)** ముఖ్యమంత్రి సహాయనిధి పేదప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు. దౌల్తాబాద్ గ్రామపంచాయితీ కి చెందిన దాసరి మంగమ్మకు మంజూరైన 50000 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.వెంకటప్ప , యం .జగనప్ప , మలే అంజి,సూరారం సాయిలు, యం.గోపాల్ గౌడ్, యం పుల్లప్ప, డి.అనంతప్ప పాల్గొన్నారు. సీఎం సహాయనిది చెక్కు అందుకున్న మంగమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకట్రావు మరియు మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర సమగ్రత నిజమైన అభివృద్ధి

### సీనియర్ నేత పల్లపు సురేందర్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో జవాబుదారీతనంతో కూడిన పాలన, సమగ్రత లభించాలంటే కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేం దర్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ పరిధి గోపాలపల్లి లో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భం గా గోపాలపల్లి వాసులు సతీష్, సాయి, జీవన్, శివ, క్రాంతి, విక్రమ్, రాజు మరియు ఇతర యువకులు పల్లపు సురేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పారు. అనంతరం సురేందర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి పరిధిలో అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడంద్వారా నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలు బాటలు వేయడం జరిగిందని, నిర్మాణాత్మకతతో ముందుకు సాగడానికి తోడ్పాటును అందించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాజకీయ చైతన్యం, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధిని సాధించాలంటే తప్పకుండా కాంగ్రెస్ పార్టీని ఆదరించి మరో 20 ఏళ్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలో నిలబెట్టాల్సిన అవసరం ఉందని పల్లపు సురేందర్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నడిగడ్డ తాండ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధి నడిగడ్డ తండాలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జాతీయఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కోరారు. నడిగడ్డ తండాలో నెలకొన్న సమస్యల విషయమై స్థానిక నాయకులు స్వామి నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ విభాగం అధికారులు నిర్వహించిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, జిల్లా ఆర్డీవో వెంకటరెడ్డి తదితరులతో కలిసి రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నడిగడ్డ తాండ పరిసరాలలో పర్యటించి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, పిఎసి చైర్మన్ అరికెపూడి తదితరులు మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధి నడిగడ్డ తాండాలో నెలకొన్న పలు సమస్యలపై స్వామి నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జాతీయ ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు తాము ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి స్థానిక సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. నడిగడ్డ తాండా, సుభాష్ చంద్ర బోస్ నగర్, ఓంకార్ నగర్ తదితర కాలనీలలో నెలకొన్న సమస్యలను ప్రజలు సమగ్రంగా వివరించడం జరిగిందని, త్వరలోనే వాటి శాశ్వత పరిష్కరానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే నడిగడ్డ తండా, సుభాష్ చంద్రబోస్ నగర్, ఓంకార్ నగర్ పరిధిలో చాలావరకు మౌలిక వసతులు కల్పించామని, రోడ్లు డ్రైనేజి, మంచి నీటి సరఫరా, బస్తి దవాఖాన, విధి దీపాలు మొదలు మౌలిక వసతులు కల్పించామని, ఇక మిగిలిన అవసరాలను సైతం వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని వారు ధీమాను వ్యక్తం చేశారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడలేదని, అన్ని విధాలుగా అండదండలు అందించడం జరుగుతుందన్నారు. గతంలో సమస్య పరిష్కారానికి సిఆర్పిఎఫ్ ఐజి పలు దఫాలుగా కలిసి తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా వినతులు సమర్పించడం జరిగిందని, అయితే అనుకున్న స్థాయి స్పందన రానందుననే నేడు గిరిజనులు జాతీయ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేయడం జరిగిందని అరికపూడి తదితరులు పేర్కొన్నారు. వారం రోజులలో సమగ్ర నివేదికను సిద్ధం చేయిస్తామని, అది చేతికి అందిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని, సమస్యల పరిష్కారంతోపాటు పరిసర ప్రాంతాల గిరిజనులకు రక్షణ కల్పించడంతోపాటు తండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్థానికులకు భరోసాను ఇచ్చారు. సిఆర్పిఎఫ్ సిబ్బందితో గిరిజనులు అసంబద్ధంగా వ్యవహరించకూడదని, ఏ సమస్య ఉన్న పిఎసి చైర్మన్ గా, స్థానిక ఎమ్మెల్యేగా తనకు సమాచారం ఇవ్వాల్సిందిగా అరికపూడి తండావాసులకు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంకింద అందరికి ఇళ్లు నిర్మించుకునేవిధంగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా అరికెపూడి వారికి వివరించారు. నడిగడ్డ తండాలో హాస్పిటల్, స్మశాన వాటికను నిర్మిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటుచేసి మరింత మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, కస్టోడియన్ ఎనిమీ ప్రాపర్టీ డిప్యూటీ సెక్రటరీ ముంబా, సెక్రటరీ అశోక్ కుమార్, సిఆర్పిఎఫ్ సెకండ్ కమాండెంట్ అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి, శేరిలింగంపల్లి తహసిల్దార్ వెంక రెడ్డి, శేరిలింగంపల్లి డిసి శశిరేఖ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసి అధికారులు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హాలో పింఛన్దార్ చలో ఘట్కేసర్ తహశీల్దార్ కార్యాలయం ముట్టడి జయప్రదం

### ఎమ్మార్వో రజనీకి డిమాండ్ల పత్రాన్ని / మెమోరాండమ్ అందజేసిన పింఛన్దారులు

(జనం సాక్షి) ఘట్కేసర్ సెప్టెంబర్, 15:
ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టో హామీలు ప్రకారం పింఛన్ దారుల పించందారులకిచ్చిన హామీ ప్రకారం పింఛన్లుపెంచాలంటూ అన్ని రకాల పింఛన్దాల కోసమై సామాజిక ఉద్యమ నాయకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్దారుల పింఛన్లు పెంచేందుకై తాహశీదార్ల కార్యాలయాల ముట్టడి నిర్వహించేందుకు తీసుకున్న నిర్ణయం ప్రకారం, ఘట్కేసర్ తాహసిల్దార్ కార్యాలయాన్ని డాక్టర్. మొక్క ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పింఛన్దారులు ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అధికారం చేపట్టి 20 నెలలు గడుస్తున్నా..నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్న ప్రభుత్వ తీరుపై పింఛన్ ధారులు మండిపడ్డారు. అన్ని రకాల పింఛన్దాల పింఛన్ పెంచాలంటూ.. అనగా వికలాంగులకు రూ. 6000/- పెంచాలని, వృద్ధులు ,వితంతువులు, ఒంటరి మహిళలు,నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ. 4000/-పెంచాలని, పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ. 15000 లు - ఇవ్వాలని అలాగే దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ.
హాలో పింఛన్దార్ చలో తహశీల్ధార్ కార్యాలయం ముట్టడి సెప్టెంబర్ 15 న సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత




పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి - మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తదితర సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో రజినికి పింఛన్దార్లు డిమాండ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి, యు ఎల్ బి వికలాంగుల సలహాదారు, సామాజిక ఉద్యమ నాయకుడు, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు, జర్నలిస్ట్, డాక్టర్. మొక్క ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండలాధ్యక్షులు ఆకుల లింగమల్లు ఇప్పల బాల నర్సయ్య, గడ్డం అంజయ్య నూనెముంతల రాము, జి యాదగిరి, బి. రాజు గౌడ్, మండవ పద్మ, సీనియర్ నాయకులు సిహెచ్ కృష్ణయ్య, భూతం అరుణ యాదవ్, ఎం. పూలమ్మ, వి.వనిత, మర్రి రమణమ్మ, ఎల్లమ్మ, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులూ సగ్గు శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుండె ఉపేందర్, ప్రధాన కార్యదర్శి జమ్మిగారి గణేష్, గంగి వంశీ, ఐతా సాయిలు , విఎచ్పిఎస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 27ఏళ్ల తరువాత కలుసుకున్న 1997- 98 బ్యాచ్ మిత్రులు
### అలనాటి తీపి గుర్తులు నెమరేసుకొన్న స్నేహితులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15(జనంసాక్షి):** హాయ్ రవి, హాయ్ ఉమా, హాయ్ మామ, లక్ష్మి ఎలా ఉన్నావ్, శ్రీదేవి బాగున్నావా, ఏరా బాబాయ్ ఎట్లున్నావ్, హాలో పావని, ఎలా ఉన్నారు ఫ్రెండ్ అంటూ ఆప్యాయంగా పలకరించుకున్న మధుర క్షణం కూకట్ పల్లి పరిధిలోని పి ఎన్ ఎం హైస్కూల్ లో ఆదివారం చోటు చేసుకుంది. 1997-98 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హోటల్ వైష్ణవి గ్రాండ్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. 27 ఏళ్ల తరువాత విద్యార్థులు అందరూ ఒకే వేదిక పై కలుసుకోవడం తో ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా తాము చదివిన పాఠశాల కు వెళ్లి వారి చివరగా కూర్చున్న క్లాస్ రూమ్ లో బెంచీలపై కూర్చొని ఒక్కసారి గా చిన్నతనం లోకి వెళ్లి తమ మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. చిన్నతనం లో చేసిన అల్లరి, చిలిపి పనులు గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఒకరి తరవాత ఒకరు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి వివరించుకొని ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్న పిల్లల్లా సరదాగా కాసేపు గడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మనం ఎంత ఎదిగినా ఆనాటి రోజులు, ఆ జ్ఞాపకాలు మన నుండి దూరం కావని, ఇలాగే అప్పుడప్పుడు కలుసుకొని మంచి చెడులు పంచుకోవాలని, మనం చదివిన పాఠశాల, కళాశాలల అభివృద్ధిలో కొంత భాగస్వామ్యులు కావాలన్నారు.

# ప్రజలకు తాగునీటి కష్టాలను తీర్చండి

### బీఆర్ఎస్ పార్టీ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 15(జనంసాక్షి)**
ప్రజా పాలనలో ప్రజలకు తాగునీటి కష్టాలు వచ్చాయని నీటి కష్టాలను వెంటనే తీర్చాలని బిఆర్ఎస్ పార్టీ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.గత ఐదు రోజుల నుండి యాలాల మండల కేంద్రంలోని పలు గ్రామాలలో మంచినీటి ఇబ్బంది ఏర్పడిందని ఆయన తెలిపారు .సోమవారం ఆయన ఓ వీడియో ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏమిటోనని తెలపాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతులకు గురైతే వెంటనే మరమ్మతులు చేసి నీటి సరఫరా అందించాలని కోరారు. మిషన్ భగీరథ నీటి విషయంలో అధికారులను అడిగితే దాటవేస్తున్నారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడం ద్వారా తాత్కాలిక ఏర్పాటు చేయాలని తెలిపారు.



కాగ్నా నది నుండి కొడంగల్ కు మంచినీటిని తరలించే మార్గంలో ని దౌలాపూర్, చెన్నారం, తిమ్మాయిపల్లి, అక్కంపల్లి గ్రామాలకు మంచినీటిని పునరుద్ధరించాలని కోరారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కరోజు కూడా మంచినీటి ఇబ్బందులు రాలేవని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మండల ప్రజలకు నీటి కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు.

## పంట వివరాలు నమోదు చేసుకోవాలి : ఏఈఓ నీరజ



మర్పల్లి సెప్టెంబర్ 15 (జనంసాక్షి) పంటల సాగు చేసుకున్న రైతులు తప్పనిసరిగా పంట వివరాలు నమోదు చేసుకోవాలని ఏఈఓ నీరజ పేర్కొన్నారు. సోమవారం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతుల నుండి పంట వివరాలు నమోదు చేసుకున్నారు. పంటను విక్రయించేందుకు ఆన్లైన్లో నమోదు చేస్తేనే సిసిఐ ద్వారా కొనుగోలు చేసేందుకు వీలుంటుందని ప్రతి ఒక్క రైతు తమ పంట వివరాలను వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే తప్పనిసరిగా పంట సాగు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకొని ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు

# ప్రాణాలను మింగేస్తున్న నాలాలు

### ఫెన్సింగ్, రక్షణ చర్యలు లేక ప్రమాదకరంగా..

### హైడ్రా, బల్దియా సమన్వయ లోపమే కారణం

**సిటీబ్యూరో, సెప్టెంబర్ 15 :** గ్రేటర్లో నాలాలు మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. నాలాల్లో పడి ప్రతి ఏటా వర్షాకాలంలో ఒకరిద్దరు చనిపోతున్నా హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారుల్లో చలనం రావడం లేదు. గతేడాది పాతబస్తీ, ఎల్బీనగర్ ఘటనలు మరవకంటే ముందే రెండు రోజుల కిందట ఆసిఫ్నగర్, ముషీరాబాద్ వినోబానగర్ చెందిన దినేశ్ (సన్నీ), అర్జున్, రాములు వరద నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. వీరి అచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయ లోపంతోనే నాలా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలా పేరువింటేనే వెన్నులో వణుకు కొన్ని ప్రాంతాల్లో కాలనీలు, బస్తీల నివాసాల మధ్యే నాలాలున్నాయి. ప్రతి ఏటా నాలాల వల్ల పలువురు చనిపోవడం నగరవాసుల్లో ఆందోళన కలిగిస్తోంది. గ్రేటర్లో రోడ్డుకు సమాంతరంగా నాలాలు ఉండడం వల్ల వరద ముంచెత్తినప్పుడు ఓపెన్ నాలాలు కనబడక అందులో పడి చాలా మందిప్రాణాలు కోల్పోతున్నారు.జీహెచ్ఎంసీ పరిధిలో వరద నీటి కాలువల పొడవు 1302 కిలోమీటర్ల మేర ఉండగా, 390 కిలోమీటర్లు మేజర్ నాలా, మైనర్ డ్రైయిన్స్ 912 కిలోమీటర్లు మేర ఉన్నాయి. ముఖ్యంగా నాలాల ప్రమాదాలు జరిగే వల్నరేబుల్ పాయింట్ను గుర్తించి ఆ ప్రదేశాలలో చైన్ లింక్ మేష్, ప్రమాద నివారణకు హెచ్చరిక సైనేజీ బోర్డు, ప్రీకాస్ట్ స్లాబ్స్ పనులు చేపట్టాలి.



కాగా, హైడ్రాకు అనుభవం లేకపోవడంతో నిర్వహణ సరిగా లేక నాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే మల్లేపల్లి నాలాలో పూడికతీత, పరిశుభ్రత పనులు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మల్లేపల్లి నాలాను జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి పరిశీలించారు. అవసరమైన చోట నాలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు.

## మజీద్ పూర్ పంచాయతీ కార్యాలయం గ్రామస్తులకే కేటాయించాలి



**శామీర్ పేట ( జనంసాక్షి) :** మజీద్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలన్నీ గ్రామ అవసరాలకు యాదవీధిగాఉంచాలని సోమ వారం మేడ్చల్ జిల కలెక్టరేట్ లోని ప్రజావాణిలో గ్రామస్తులు అదనపు కలెక్టర్ రాధిక గుప్తకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజు రోజుకు గ్రామంలో జనాభా పెరుగున్న దృశ్య గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈఎస్ఐ డిస్పెన్సరీ కేటాయించడం మానుకోవాలని అన్నారు. ప్రజా పాలనకు వేదికగా కార్యాలయాన్ని వాడుకునే వీలు ఉందని తక్షణమే కలెక్టర్ ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేష్, అబ్బాగౌనీ భాస్కర్ గౌడ్, కొండూరు నర్మదా, అబ్బాగౌనీ అనిల్ గౌడ్, అబ్బా గౌనీ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.